# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.06.12.2020.**

**స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో - ఆపరేషన్ నిఘా కార్యక్రమాన్ని నిర్వహించి చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న13 మంది నిందితులు అరెస్ట్**

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు మరియు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కమీషనర్ శ్రీ వినీత్ బ్రిజ్‌లాల్ గారి ఆదేశాల మేరకు అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణా మరియు చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నియంత్రించడానికి విజయవాడ నగరంలో వివిధ ప్రాంతాలలో ఆపరేషన్ నిఘా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ క్రమంలో భాగంగా చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడానికి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఏ.డి.సి.పి. శ్రీ ఎం.సత్తిబాబు గారి ఆధ్వర్యంలో ది.06.12.2020వ తేదీన విజయవాడ నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో ఆపరేషన్ నిఘా కార్యక్రమాన్ని నిర్వహించి పేకాట నిర్వహిస్తున్న 7 గురు వ్యక్తులను, గుట్కా మరియు విదేశీ సిగరెట్‌లను విక్రయిస్తున్న ఒక వ్యక్తిని, ట్రాక్టర్ మరియు టిప్పర్ లారీలలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరిని మొత్తం-13 మంది నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి నగదు, చరవాణీలు, కారు, 27 టన్నుల ఇసుక, నిషేధిత గుట్కాకా, విదేశీ సిగరెట్‌లు మరియు మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

1) మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రామవరప్పాడు అవుటర్ రింగ్ ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.1,06,010/-లు నగదు, 1-కారు, మరియు ఏడు చరవాణీలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

2) ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత గుట్కా మరియు విదేశీ సిగరెట్‌లను విక్రయిస్తున్న ఒక వక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి రూ.85,000/-లు విలువ గల నిషేధిత గుట్కా మరియు విదేశీ సిగరెట్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

3) కంకిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని 3 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

4) సూర్యారువుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో టిప్పర్ లారీ ద్వారా అక్రమంగా ఎక్కువ లోడుతో ఇసుకను తరలిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని 24 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకోవడం జరిగిందిప.

5) కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత గుట్కా విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్దనుండి సుమారు రూ.28,000/-లు విలువ గల నిషేధిత గుట్కా మరియు ప్యాకెట్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

6) భవానీపురం ఎస్.ఇ.బి., పి.ఎస్. వారు అక్రమ మద్యం తరలిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 8 మద్యం బాటిల్స్ మరియు ఈస్ట్ ఎస్.ఇ.బి., పి.ఎస్. వారు అక్రమ మద్యం తరలిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 12 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ తనిఖీలలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ శ్రీ హనీష్, ఎస్.ఐలు శ్రీ గురుప్రకాష్, శ్రీ రవి, శ్రీ అర్జున్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

--x--